షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...


# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 19 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 2 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 19 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 2 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## భారత జనాభా వృద్ధిరేటుపై ఆందోళన



- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి మించి ఉండాలని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోంది
- జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం
- సమాజంలో సంతానోత్పత్తి రేటు 2.1 శాతం కంటే తక్కువగా ఉంటే.. ఆ సమాజం ఎలాంటి సంక్షోభం అవసరం లేకుండానే భూమిపై మనుగడ అంతరించిపోయే ప్రమాదం

## అలక వీడని షిండే..



- ఇంతకీ మహారాష్ట్ర సీఎం ఎవరు..?
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి పేరుపై ఉత్కంఠకు తెరపడనుందా?
- మహారాష్ట్ర సీఎం ఎవరనేది ఇప్పట్లో ఖరారు కానప్పటికీ.. బీజేపీ నుంచి సీఎం అవుతారన్నదీ దాదాపు ఖాయంగా కనిపిస్తోంది
- సీఎం అభ్యర్థి ఖరారు కానప్పటికీ ప్రమాణస్వీకార తేదీ, స్థలం ఖరారయ్యాయి.



### క్యాబినెట్ సమావేశం
## షెడ్యూల్‌లో మార్పు

- ఆ సమావేశం షెడ్యూల్ మారుస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ
- డిసెంబర్ 4వ తేదీన జరగాల్సిన ఏపీ కేబినెట్ సమావేశాన్ని డిసెంబర్ 3వ తేదీ(మంగళవారం)కి మారుస్తూ ఉత్తర్వులు
- సూపర్ సిక్స్ పథకాలు, ఇసుక పాలసీ, ఎన్నికల హామీలు సహా పలు అంశాలపై చర్చించే అవకాశం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశం షెడ్యూల్‌లో మార్పు జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన డిసెంబర్ 4వ తేదీన జరగాల్సిన ఏపీ కేబినెట్ సమావేశాన్ని డిసెంబర్ 3వ తేదీ(మంగళవారం)కి మారుస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. తొలుత డిసెంబర్ 4న వెలగపూడి సచివాలయం మొదటి బ్లాక్ మీటింగ్ హాలులో సమావేశం ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తాజాగా సమావేశం తేదీని ఒకరోజు ముందుకు - మిగతా3లో

### పవర్ కావాలంటే
# పవన్



- పవన్ కల్యాణ పూర్తి ఫామ్ లో ఉన్నాడు.
- రాజకీయ రంగంలోనూ 2024 ఎన్నికల తర్వాత ఆయన పవర్ స్టార్ అయ్యారు
- పవర్ కావాలంటే పవన్ వెంట ఉండాలన్న నినాదాన్ని ఆయన వెంట పెట్టుకుని తిరుగుతున్నారు.
- పవన్ కల్యాణ్ పక్కన ఉంటే చాలు గెలుపు తథ్యమన్న భావన రాజకీయపార్టీల్లో నెలకొంది
- పది కాలాల పాటు అధికారంలో ఉండాలంటే పవన్ సహకారం అవసరమన్న నమ్మకంలో నేతలున్నారు

**అమరావతి**

జనసేన అధినేత పవన్ కల్యాణ పూర్తి ఫామ్ లో ఉన్నాడు. సినీరంగంలో వెలిగిపోయినట్లుగా రాజకీయ రంగంలోనూ 2024 ఎన్నికల తర్వాత ఆయన పవర్ స్టార్ అయ్యారు. పవర్ కావాలంటే పవన్ వెంట ఉండాలన్న నినాదాన్ని ఆయన వెంట పెట్టుకుని తిరుగుతున్నారు. ఇది ఆయనకు వెన్నంటి ఉన్న కాపు సామాజికవర్గం కావచ్చు. అభిమానులు కావచ్చు. ఆయనకు జనంలో ఉన్న క్రేజ్ కావచ్చు. పవన్ కల్యాణ్ పక్కన ఉంటే చాలు గెలుపు తథ్యమన్న భావన రాజకీయపార్టీల్లో నెలకొంది. పవన్ కల్యాణ్ ను వదులుకునేందుకు బహుశ కూటమిలోని ఏ పార్టీ సిద్ధంగా లేదు. పది కాలాల పాటు అధికారంలో ఉండాలంటే పవన్ సహకారం అవసరమన్న నమ్మకంలో నేతలున్నారు అదే సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా పవన్ కల్యాణ్ కు అన్ని విధాలుగా గౌరవం ఇస్తున్నారు. గుర్తింపు ఇస్తున్నారు. ఆయన అడిగింది అడిగినట్లు చేస్తున్నారు. తన వారిని కాదనుకుని మరీ పవన్ మాటను తీసిపక్కన పెట్టలేని పరిస్థితుల్లో చంద్రబాబు ఉన్నారు. వంద రోజులు పాలన సమావేశంలోనూ, ఇటీవల జరిగిన ఎమ్మెల్యేలతో జరిగిన భేటీలోనూ ఇదే కూటమితో వచ్చే ఎన్నికల్లో వెళతామని చంద్రబాబు చెప్పారంటే పవన్ వెంట ఉంటే విజయం తమ వెంటేనన్న ధీమాతో ఉన్నారు. పవన్ కల్యాణ్ కు పెద్దగా పదవీకాంక్ష లేదు. అధికార దాహం కూడా లేదని, అలాగే పాలనలో పెద్దగా - మిగతా3లో

### దేశ భద్రతకు భంగం కలిగించేలా
# అక్కడ స్మగ్లింగ్

- బియ్యం ఎగుమతి కోసమే కాకినాడ పోర్టును లాక్కున్నారు
- వైసీపీ పాలనలో కాకినాడ పోర్టును లాక్కుని యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణాను కొనసాగించారు
- ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు.
- కాకినాడ పోర్టులోకి అరబిందో రియాలిటీ ఎలా వచ్చిందో జగన్ చెప్పాలి
- బెదిరించి మరీ 41 శాతం వాటా రాయించుకున్నారు



**అమరావతి**

వైసీపీ పాలనలో కాకినాడ పోర్టును లాక్కుని యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణాను కొనసాగించారని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టు నుంచి మూడేళ్లలో కోటీ 31 లక్షల టన్నులు ఎగుమతి చేశారని వెల్లడించారు. కాకినాడలో మూడేళ్లలో చేసిన బియ్యం ఎగుమతి విలువ రూ. 48,537 కోట్లని వివరించారు. విశాఖ, గంగవరం, కృష్ణపట్నం కంటే కాకినాడ నుంచే ఎక్కువ ఎగుమతి చేశారని పేర్కొన్నారు. భారీగా ఎగుమతులు జరిగాయి కనుకనే కాకినాడ పోర్టుపై ప్రత్యేక దృష్టిని సారించామని తెలిపారు. కాకినాడ పోర్టులోకి అరబిందో రియాలిటీ ఎలా వచ్చిందో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. బెదిరించి మరీ 41 శాతం వాటా రాయించుకున్నారని ఆరోపించారు. అరబిందో రియాలిటీకి ఎలా దక్కిందో సమగ్ర దర్యాప్తు జరగాలని - మిగతా3లో



## తీరం దాటిన ఫెంగల్ తుఫాన్

- ఏపీలో భారీ వర్షాలు
- రానున్న 6 గంటలలో బలహీనపడి తీవ్ర వాయుగుండంగా తుఫాన్
- దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశం
- ఇక నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం

### అలా చేసుండాల్సింది
# కాదు తమ్ముడు



- ఐ మిస్ యూ: మంత్రి లోకేశ్..
- అందరి కష్టాల గురించి తన దృష్టికి తెచ్చేవాడని, కానీ తన కష్టం గురించి మాత్రం ఎప్పుడూ చెప్పలేదంటూ మనోవేదనకు గురైన లోకేష్
- ఆత్మహత్యకు పాల్పడి పార్టీకి, తనకు తీరని లోటు మిగిల్చావు
- ఏదైనా సమస్య ఉంటే తనకు చెప్పాల్సింది

**అమరావతి**

టీడీపీ కార్యకర్త, తన వీరాభిమాని శ్రీను మృతిపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అందరి కష్టాల గురించి తన దృష్టికి తెచ్చేవాడని, కానీ తన కష్టం గురించి మాత్రం ఎప్పుడూ చెప్పలేదంటూ లోకేశ్ మనోవేదనకు గురయ్యారు. ఆత్మహత్యకు పాల్పడి పార్టీకి, తనకు తీరని లోటు మిగిల్చావంటూ ఆయన బాధపడ్డారు. శ్రీను ఆత్మహత్యాయత్నం గురించి తెలుసుకుని కాపాడేందుకు - మిగతా3లో

# దేశ భద్రతకు భంగం కలిగించేలా అక్కడ స్మగ్లింగ్

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఏపీ తీరంలో ఏ పోర్టుకు లేనివిధంగా కాకినాడ పోర్టులో బియ్యం ఎగుమతి జరిగిందని ఆరోపించారు. కాకినాడ సీ పోర్టు మెడపై కత్తి పెట్టి పోర్టును లాగేసుకుని అరబిందో కంపెనీకి అప్పచెప్పారని వివరించారు. స్మగ్లింగ్ మాఫియాను అరికట్టేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అరబిందోకు అసలైన బాస్ ఎవరో చెప్పాలని తెలిపారు. రేషన్ బియ్యం తయారికి ప్రభుత్వానికి ప్రతి కిలోకు రూ.43.40 పైసలు ఖర్చు అవుతుండగా కేవలం రూ. 10 లకే పేదల వద్ద కొనుగోలు చేసి విదేశాలకు తరలించి వేలాదికోట్లను సంపాదించుకున్నారని అన్నారు. చిత్తూరు, శ్రీకాకుళం బియ్యాన్ని అక్రమంగా జాతీయ రహదారి గుండా కాకినాడ పోర్టుకు తరలించారని మండిపడ్డారు.

కాకినాడ పోర్ట్ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో ఎన్నో అంశాలు వెలుగులోకి వచ్చాయని, దేశ భద్రతకు భంగం కలిగించేలా అక్కడ స్మగ్లింగ్ జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. రూ.12,800 కోట్లతో ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో మంత్రిగా తాను తెనాలి నియోజకవర్గంలో పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లో తనిఖీ చేశామని, ఆ తరువాత తనిఖీల్లో కూడా తూకాల్లో తేడాలు ఉన్నాయని చెప్పారు. 51,427 మెట్రిక్ టన్నుల బియ్యం కాకినాడలో తనిఖీల్లో పట్టుకున్నామన్నారు. 13 కంపెనీలపై కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. దీంతో వారు కోర్టుకు వెళ్లి బియ్యం విడుదలకు ఆదేశాలు తెచ్చారని.. వారి నుంచి 43.50 కిలోల చొప్పున ధర కట్టి బియ్యం వెనక్కి ఇచ్చామని మంత్రి తెలిపారు.

కాకినాడలో అసలు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందని.. గత ఐదేళ్లల్లో కాకినాడ పోర్టులోకి



ఒక్కరూ కూడా వెళ్లలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కాకినాడ పోర్టు దగ్గర తనిఖీలు ఎందుకు అని అందరూ ఆలోచనలు చేస్తున్నారని, జగన్ సిఎంగా ఉన్నప్పుడు డోర్ డెలివరీ పేరుతో 969 వాహనాలు కొని, రూ.16 వేల కోట్లు వృధా చేశారని మంత్రి ఆరోపించారు. గతంలో రేషన్ షాపుల ద్వారా పంపిణీ పదిహేను రోజులు సాగేదని, ఈ వ్యాన్ల ద్వారా జిల్లాల వారీగా ఒక నెట్ వర్కు ఏర్పాటు చేశారని, కిలో పది రూపాయల చొప్పున ప్రజల నుంచి రేషన్ బియ్యం కొని స్మగ్లింగ్‌కు పంపుతున్నారని అన్నారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం ఎగుమతి బాగా జరిగిందని.. అరవిందో నుంచి పోర్ట్ లాక్కుని మరీ బియ్యం ఎగుమతి చేశారని.. 23,51,218 కృష్ణపట్నం, 38,2000 మెట్రిక్ టన్నులు విశాఖ నుంచి పంపారని.. కాకినాడ పోర్ట్ నుంచి కోటి 30,18, 400 మెట్రిక్ టన్నుల బియ్యం.. అంటే సుమారు 48,537 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం ఎగుమతి చేశారని మంత్రి అన్నారు. దీని వెనుక ఎవరున్నారో బయటకు లాగుతున్నామని చెప్పారు.

గత ప్రభుత్వంలో ఇంత అవినీతి జరిగితే జగన్‌కు తెలియకుండా ఉంటుందా.. అని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. కార్పొరేట్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కెవి రావు కుటుంబాన్ని బెదిరించి 41శాతం వాటా రాయించుకున్నారని, పోర్ట్‌ను పూర్తి గా లాక్కుని ఈ విధంగా దందా చేయడానికి దేశ భద్రతను కూడా పక్కన పెట్టారని విమర్శించారు. భద్రత లేని పోర్ట్‌లో గంజాయి, మారణాయి ధాలు రావని ఎలా చెబుతారని మంత్రి ప్రశ్నించారు. పవన్ ఇవే అంశాలను ప్రస్తావిస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారన్నారు. కాకినాడను స్మగ్లింగ్ డెన్‌గా మార్చింది ఎవరు.. ఆనాడు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. అరబిందోకి అసలైనా బాస్ ఎవరో ఇప్పుడు తెలుస్తుందని, గతంలో బియ్యం అక్రమాలు జరిగినా ఈ స్థాయిలో ఎప్పుడూ లేదని, గత ముదేళ్లల్లో కోటీ 31 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేశారన్నారు. కరోనా సమయంలో 6,300 కోట్ల రూపాయల బియ్యం తరలించారని, వ్యవస్థలను వారి గుప్పెటలో పెట్టుకుని అధికారులను వాడుకున్నారని ఆరోపించారు. కన్నబాబు, ద్వారంపూడి అప్పుడు ఎందుకు మాట్లాడడంలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ఇన్ని కోట్ల అవినీతి జరిగితే గత పాలకులకు తెలియదంటే నమ్మాలా.. నిజంగా తెలియలేదంటే... అది గత ఐదేళ్లుగా ప్రభుత్వం అసమర్ధత కాదా.. అని నిలదీశారు. రేషన్ బియ్యం మాఫీయా జగన్ హయాంలో రెచ్చిపోయిందని, జగన్ పోర్ట్‌ను తన ఆధీనంలోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. బెదిరించి, భయపెట్టి అరబిందో కు పార్టనర్ షిప్ కట్టపెట్టారని, ఈ రేషన్ మాఫియాను పూర్తి గా అరికట్టాలని మంత్రి నాదెండ్ల అన్నారు. తమ వంతుగా ఇందుకోసం చాలా కృషి చేస్తున్నామని, పవన్ కళ్యాణ్ అంత లోపలకి వెళ్లారంటే అది ప్రజల కోసమేనని అన్నారు. పేదల బియ్యం కాపాడాలనే తపనతో మేము పని చేస్తున్నామని, వ్యవస్థలను మార్చడానికి తాము కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని, దళారుల వ్యవస్థను కూడా పూర్తి గా అరికట్టాలని అన్నారు. ఈ ప్రక్షాళనలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారని, రాష్ట్రంలో రేషన్ అక్రమాలు అరి కట్టేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీకి వైసీపీ ఎంపీ లేఖ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 01:** దేశ రాజధాని న్యూఢిల్లీలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులు సభ్యుల పని తీరును ప్రభావితం చేస్తున్నాయని.. ఈ నేపథ్యంలో దక్షిణాదిన పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని కేంద్రానికి తిరుపతి ఎంపీ, వైఎస్ఆర్‌సీపీ నేత మద్దిల గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజజుకి ఎంపీ గురుమూర్తి ఆదివారం లేఖ రాశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆలోచనలు అనే పుస్తకంలో ఈ అంశాన్ని ప్రస్తావించారని ఆయన రాసిన లేఖలో ప్రస్తావించారు. 1968లో లోక్‌సభలో స్వతంత్ర సభ్యుడు ప్రకాశ్ వీర్ శాస్త్రి ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దక్షిణాదిన పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం వల్ల జాతీయ సమగ్రత మరింత పెరుగుతుందని ఆయన తెలిపారు. వాతావరణ ప్రతికూలతలు లేక పోవడం వల్ల పార్లమెంట్‌లో ఉత్పాదకత కూడా పెరుగుతుందని ఆయ పేర్కొన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. ఇవి డిసెంబర్ 20వ తేదీ వరకు జరగనున్నాయి.

**ఏడాదిలో మూడు సార్లు..**

పార్లమెంట్ ఉభయ సభలు ఏడాదికి మూడు సార్లు సమావేశమవుతాయి. జనవరి నెలాఖరున బడ్జెట్ సమావేశాలు



ప్రారంభమవుతాయి. మధ్యలో కొన్నాళ్లు విరామంతో రెడు విడతలుగా సమావేశాలు సాగుతాయి. జులై – ఆగస్ట్ మాసాల్లో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయి. నవంబర్ %–% డిసెంబర్ నెలల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహిస్తారు. అయితే ఈ మూడు సమావేశాల్లో కనీసం ఒకటైనా దక్షిణ భారతదేశంలో నిర్వహించాలని చాలా కాలంగా పలువురు దక్షిణాది ఎంపీలు తమ తమ రాజకీయ పార్టీలను విస్మరించి డిమాండ్ చేస్తున్నారు.

**ఒక్కటి కాదు..**

ఇక రాజధాని ఢిల్లీలో చలి కాలంలో చలి, వేసవి వేడి భరించలేని స్థాయిలో ఉంటాయి. అలాగే వర్షాకాల సమావేశాల్లో తీవ్ర ఉక్కపోతను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అదే విధంగా శీతాకాల సమావేశాల సమయలో తీవ్ర చలితో పాటు ప్రాణాంతక స్థాయిలో వాయు కాలుష్యం ఉంటుంది.

**ఆ కారణంతోనే ప్రతిపాదన..**

ఈ పరిస్థితుల్లో ఈ పార్లమెంట్ సమావేశాలు దక్షిణ భారతదేశంలో నిర్వహించాలని డిమాండ్ మళ్లీ తెర మీదకు వచ్చింది. ఆ క్రమంలోనే తాజాగా వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి ఈ ప్రతిపాదన తన ఎక్స్ ఖాతా వేదికగా చేశారు. దక్షిణాదిలో పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం వల్ల జాతీయ సమైక్యత మరింత పెంపొందుతుందని ఆయన తెలిపారు.

**సభలో చర్చకు సిద్ధం..**

ఇంకోవైపు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఈ అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తేందుకు ఎంపీ గురుమూర్తి ప్రయత్నిస్తున్నారు. జీరో అవర్‌లో చర్చ కోరుతూ ఆయన నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.

**ఆంధ్ర ఎంపీకి తెలంగాణ ఎంపీ మద్దతు**

అయితే గురుమూర్తి ప్రయత్నాన్ని తెలంగాణలోని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్వాగతించారు. ఈ అంశంపై తమ పార్టీ అధిష్టానంతో చర్చించి తాను సైతం తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

## ఆ సినిమా నిర్మాత, దర్శకుడిని

# ఎందుకు సన్మానించలేదు

విజయవాడ: మాజీ సీఎం జగన్ దర్శకుడు రాంగోపాల్ వర్మలపై తీవ్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. అనాడు విర్రవీగిన రాంగోపాల్ వర్మ ఇప్పుడు భయపడి పారిపోయారని, జగన్ ప్రభుత్వం సహకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లను కించపరిచేలా సినిమాలు తీశారని విమర్శించారు. తన ట్విట్టర్లో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి పైశాచిక ఆనందం పొందారని, ఇప్పుడు కేసులకు భయపడి అడ్రెస్ లేకుండా దాక్కున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. రాంగోపాల్ వర్మకు దమ్ముంటే.. ధైర్యంగా నిలబడాలని.. అప్పుడు చేసింది కరెక్టు అని చెప్పాలని.. అనాడు రెచ్చిపోయి.. ఇప్పుడు దాక్కున్న వైసీపీ నేతలు కొడాలి నాని, వంశీ, అవినాష్‌ల గురించి సినిమా తీయాలని బుద్దా వెంకన్న డిమండ్ చేశారు. వర్మ సినిమాలకు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఇప్పుడు కేసులు పెట్టడం ఏమిటని జగన్ అంటున్నారని.. జగన్‌కు సిగ్గు ఉందా.. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఈ సినిమాల గురించి మాట్లాడతారా.. అంటూ మండిపడ్డారు. భార్య, కూతుళ్లను వదిలేసిన వర్మను వెనుకేసుకొచ్చి మాట్లాడతారా.. జగన్ కూడా తల్లి, చెల్లిని బయటకు పంపేశారని తీవ్రస్థాయిలో బుద్దా వెంకన్న విమర్శించారు. జగన్ వివేకం సినిమా గురించి ఎందుకు గగ్గోలు పెడుతున్నారని.. మరి ఆ సినిమా నిర్మాత, దర్శకుడిని ఎందుకు సన్మానించలేదని బుద్దా వెంకన్న ప్రశ్నించారు.. వ్యూహం సినిమా తీసిన నిర్మాతను టీటీడీ బోర్డు సభ్యుడిని చేస్తారా.. చంద్రబాబును కించపరిచేందుకే ఇలాంటి చెత్త సినిమాలను వర్మతో జగన్ తీయించారని.. అందుకే ఇప్పుడు వర్మను కాపాడాలని సిగ్గు లేకుండా జగన్ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. జగన్ అసలు బాగోతం తెలిసి వైసీపీని వీడేందుకు ఆ పార్టీ నేతలు సిద్దంగా ఉన్నారని.. వైసీపీ





పూర్తిగా ఖాళీ అయిపోవడం ఖాయమని.. కూటమి పార్టీల వైపు కీలక నేతలు చూస్తున్నారని బుద్దా వెంకన్న అన్నారు. జగన్ అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అని.. అలాంటివాళ్లను ఎవరూ ఇక నమ్మరని, తెలుగువారి పేరు చెబితే... ఎన్టీఆర్, చంద్రబాబులు చేసిన సంక్షేమం, అభివృద్ధి ప్రపంచ దేశాల్లో గుర్తుకు వస్తుందని బుద్దా వెంకన్న అన్నారు. అదే జగన్ పేరు చెబితే.. అవినీతి, అరాచకాలకు బ్రాండ్ అంబాసిడర్ అనే నానుడి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పరువు, ప్రతిష్టలను అమెరికాలో కూడా తీసేసిన చరిత్ర జగన్‌దని ఎద్దేవా చేశారు. ఇటీవల జగన్ చేస్తున్న వ్యాఖ్యలు చూస్తే.. అతని మైండ్ కూడా సరిగా లేదనిపిస్తోందని ఎద్దేవా చేశారు. జగన్ ఆదేశాలతోనే.. వారి సోషల్ మీడియాలో నీచమైన పోస్టులు పెట్టారని, చంద్రబాబుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను కూడా వదలకుండా పోస్టులు పెట్టారని ఆరోపించారు. వర్మ పెట్టిన పోస్టులు కూడా తాడేపల్లి ప్యాలెస్ నుంచే వచ్చాయని ఆక్షేపించారు. ఇది నిజమని తాము అంటున్నామని.. 'రాంగోపాల్ వర్మకు దమ్ముంటే నేనే సొంతంగా పోస్టులు పెట్టానని చెప్పాలి. మీకు లాగా కేసులకు భయపడి పారిపోయే వ్యక్తులం కాదు' అంటూ బుద్దా వెంకన్న వ్యాఖ్యలు చేశారు.

గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని తాము ఎన్నో పోరాటాలు చేశామని బుద్దా వెంకన్న అన్నారు. ఇప్పుడు కేసులు పెట్టగానే.. తలో దిక్కు పారిపోయి.. దాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. తాము చంద్రబాబు కోసం ప్రాణాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉంటామని, మీకు ధైర్యం ఉంటే ఇప్పుడు రావాలని ఆయన సవాల్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు వాగిన వారు.. ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు. ఒకప్పుడు గ్రేట్ డైరెక్టర్‌గా ఉన్న రాంగోపాల్ వర్మ.. జగన్ పంచన చేరగానే.. చీఫ్ డైరెక్టర్‌గా మారారని అన్నారు. ఎవరైనా సీఎం చంద్రబాబు జోలికి అన్యాయంగా వస్తే.. వారు నాశనం అవడం ఖాయమన్నారు. ఆర్ధికంగా కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడంపై ముఖ్యమంత్రి దృష్టి సారించారని, ఈ అభివృద్ధిని అడ్డుకోవాలనే.. వైసీపీ నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చంద్రబాబుకు ఉన్న ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలని జగన్ చూస్తున్నారని, వివేకానందరెడ్డిని ఎవరు చంపారో షర్మిల, సునీతారెడ్డి ఇప్పటికే చెప్పారన్నారు. వైఎస్సార్‌సీపీ టైటానిక్ షిప్ లాంటిందని, తప్పకుండా మునిగిపోవడం ఖాయమని అన్నారు. వైఎస్సార్‌సీపీలో జగన్ తప్ప అందరూ వెళ్లిపోతారని జోష్యం చెప్పారు. బాలినేని వంటి నాయకులు కూడా జగన్‌ను ఛీ కొడుతున్నారని, జగన్ ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకుని లెంపలేసుకోవాలని బుద్దా వెంకన్న సూచించారు.

## తీరం దాటిన ఫెంగల్ తుఫాన్..



**విశాఖపట్నం :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ పుదుచ్చేరి సమీపంలో తీరం దాటిందని వాతావరణ విభాగం వెల్లడించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరిలలో ఫెంగల్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది. అయితే పశ్చిమ దిశగా నెమ్మదిగా కదులుతూ రానున్న 6 గంటలలో బలహీనపడి తీవ్ర వాయుగుండంగా తుపాన్ మారనుందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆదివారం, సోమవారం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో వర్షాలు కొనసాగే అవకాశముందని వివరించింది. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాలు కాకినాడ, కోనసీమ జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ఇక నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. దీంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయంది. దక్షిణ కోస్తా తీరంలో చేపల వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు వాతావరణ విభాగం స్పష్టం చేసింది. ఇక తుఫాన్ కారణంగా రాష్ట్రంలోని అన్ని పోర్టులల్లో జారీ చేసిన ప్రమాద హెచ్చరికలు ఉప సంహరించినట్లు ప్రకటించింది. అయితే తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశ ముందని హెచ్చరించింది. ఫెంగల్ తుపాన్ కారణంగా.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరు పేటలో 17 సెంటిమిటర్ల మేర వర్ష పాతం నమోదు అయిందని వాతావరణ విభాగం వెల్లడించింది. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. దీంతో తగు జాగ్రత్తలు పాటించాలని ఇప్పటికే పలు జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు ఈ తుఫాన్‌పై సీఎం చంద్రబాబు నాయుడు శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియట్ టైంలో అంచనా వేసి చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## అలా చేసుండాల్సింది కాదు తమ్ముడు..

-మొదటిపేజీ తరువాయి

తీవ్ర ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తనకు చెప్పాల్సిందని, అంతేగానీ ఇలా ప్రాణాలు తీసుకోవడం చాలా విచారకరమని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా తన బాధను తెలియజేస్తూ ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.

**మంత్రి లోకేశ్ ట్వీట్ ఇదే..**

“అన్నా.. అన్నా... అని పిలిచేవాడివి. ఎవ్వరికీ ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసే వాడివి. నా పుట్టినరోజు, పెళ్లి రోజులను పండగలా నిర్వహించేవాడివి. నీకు ఆపద వస్తే ఈ అన్నకి ఒక్క మెసేజ్ చేయాలని అనిపించలేదా?. దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు. ఐ మిస్ యూ. ఆత్మాభిమానం ఉండొచ్చు. కానీ ఆత్మహత్య చేసుకునేంతగా కాదు. నువ్వు బలవన్మరణానికి పాల్పడిన విచారకర సంఘటన సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న వెంటనే, నిన్ను బతికించుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. సారీ శీను.. నీకున్న కష్టమేంటో నాకు ఎప్పుడూ చెప్పలేదు. నీకు కలిగిన నష్టమేంటో ఏ రోజూ నాకు తెలియనివ్వలేదు. నువ్వు లేవు.. కానీ నీ కుటుంబానికి నేనున్నా. నీ అన్నగా ఆ కుటుంబానికి అండగా ఉంటూ బాధ్యతల్ని నెరవేరుస్తా. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నా అభిమానులు, సోషల్ మీడియా యాక్టివిస్టులకు ఇదే నా విన్నపం. అప్పులో, అనారోగ్యమో, ఆత్మాభిమానమో, కుటుంబ సమస్య ఏమైనా కానివ్వండి.. కుటుంబం, స్నేహితులు, బంధువులు, పార్టీలో హితులు వంటి వారితో షేర్ చేసుకోండి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. బతికి ఉందాం.. మరికొందరిని బతికించుకుందాం.. దయచేసి ఇటువంటి తప్పుడు నిర్ణయాలు ఎవ్వరూ తీసుకోవద్దు” అంటూ భావోద్వేగ పోస్టు పెట్టారు.

## క్యాబినెట్ సమావేశం షెడ్యూల్‌లో మార్పు

-మొదటిపేజీ తరువాయి

మార్చుతూ మళ్లీ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఈ సమావేశంలో చర్చించాల్సిన ప్రతిపాదనలను డిసెంబర్ 1వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా పంపాలని పలు శాఖలను సీఎస్ ఆదేశించారు. పేదలకు రేషన్ కార్డులు జారీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, సూపర్ సిక్స్ పథకాలు, ఇసుక పాలసీ, ఎన్నికల హామీలు సహా పలు అంశాలపై మంత్రిమండలి చర్చించనుంది. ఇటీవల సంచలనంగా మారిన అదానీ విద్యుత్ కొనుగోళ్ల లంచం వ్యవహారం, అందులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాత్ర వంటి అంశాలపైనా సుదీర్ఘ చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది. కాగా, నవంబర్ 20న క్యాబినెట్ సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## పవర్ కావాంటే పవన్

-మొదటిపేజీ తరువాయి

జోక్యం చేసుకునే మనస్తత్వం కాదని, తన పని తాను చేసుకుబోయే వ్యక్తి కనుక ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరిందని టీడీపీ నేతలే అంగీకరిస్తున్నారు. ఇక కూటమిలోని మరొక పార్టీ బీజేపీ. బీజేపీ పవన్ కల్యాణ? ను కేవలం ఆంధ్రప్రదేశ్ కు పరిమితం చేసి చూడటం లేదు. దక్షిణాది రాష్ట్రాలకు తమ పార్టీకి ముందు ముందు భవిష్యత్ నేతగా భావిస్తుంది. అందుకే పవన్ కల్యాణ? కు బీజేపీ కేంద్ర నాయకత్వం అంత ప్రయారిటీ ఇస్తుంది. పవన్ తరచూ ఢిల్లీ వెళుతూ యన ప్రాతినిధ్యం వహించే శాఖకు మాత్రం నిధులు దండిగానే మంజూరు చేసుకుంటున్నారు. బీజేపీ అధినాయకత్వం కూడా పవన్ ను మచ్చిక చేసుకుంటుంది. మరో వైపు పవన్ కల్యాణ? కూడా వ్యక్తిగతంగా బీజేపీ కంటే మోదీ, అమిత్ షాలకు వీరభక్తుడిగా నిలిచారు. వారిద్దరినీ అమితంగా ప్రేమించే పవన్ కల్యాణ? వారిని వదులకుని వేరు కుంపటి పెట్టుకునే ప్రయత్నం చేయరన్నది అంతే వాస్తవం. అందుకే జమిలి ఎన్నికలు 2027 ఎన్నికల్లో జరుగుతాయిని ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే పవన్ కల్యాణ్ పంట పండినట్లే. ఎందుకంటే ముందు వచ్చిన ఎన్నికల్లో పవన్ కల్యాణ? ఈసారి అత్యధిక స్థానాలను కూటమి పార్టీల నుంచి తెచ్చుకునే అవకాశముంది. మొన్నటి ఎన్నికల్లో 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాలకే పరిమితమైన జనసేనాని ఈసారి మాత్రం అంతకు రెట్టింపు స్థానాలను కోరే అవకాశముంది. అందుకే జనసేనలోకి పార్టీ నేతలను చేర్చుకుంటున్నారని అంటున్నారు. టీడీపీ నుంచి కూడా పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చని అంటున్నారు. కనీసం యాభై స్థానాలకు పైగానే ఈసారి పోటీచేయాలన్న ఉద్దేశ్యంతో ఆయన ఉన్నారని తెలిసింది. తాను కింగ్ మేకర్ గా మారాలన్నది పవన్ కల్యాణ్ వ్యూహంగా కనిపిస్తుంది. అందుకే పవన్ ఏం మాట్లాడకుండా తన పని తాను చేసుకుపోతున్నారు. అయితే ఇటీవల శాసనసభలో పదేళ్ల పాటు సీఎంగా చంద్రబాబు ఉండాలని చేసిన కామెంట్స్ కూడా వ్యూహాత్మకమేనని అంటున్నారు. ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు జమిలి ఎన్నికల తర్వాత చోటు చేసుకుంటాయన్న అభిప్రాయం మాత్రం బలంగా వినిపిస్తుంది.

## బూడిద తరలింపు వివాదం..

## జేసీ అస్మిత్‌రెడ్డిపై చంద్రబాబు ఫైర్

నిన్న అనంతపురం జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమానాశ్రయంలో తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డిని మందలించినట్టు తెలిసింది. వైఎస్సార్ జిల్లాలోని ఆర్టీపీపీ బూడిద తరలింపునకు సంబంధించి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## 40 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 1)
పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ2 లో నిర్మాణంలో (తరువాయి 4లో...)

# ప్రజల మనిషి మాగుంట సుబ్బరామరెడ్డి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)
ప్రజల మనిషిగా నిలిచిన వ్యక్తి మాగుంట సుబ్బరామరెడ్డి అని రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలా వీరాంజనేయ స్వామి అన్నారు. నగరంలోని పివిఆర్ గ్రౌండ్స్ నందు జరిగిన స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 29వ వర్ధంతి వేడుకల్లో జిల్లా ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి, పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రకాశం నెల్లూరు జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాలలో మాగుంట కుటుంబం విశేష సేవలు అందించిందని కొనియాడారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా కళాశాలలను ఏర్పాటు చేసి ఎంతో మందికి విద్యాదానం చేసిన గొప్ప మహనీయులు సుబ్బరామిరెడ్డి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆయన సోదరుడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో ఒంగోలులో సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. నాడు ప్రకాశం జిల్లా ప్రజల తాగునీటిని తీర్చిన ఘనత సుబ్బరామిరెడ్డికి దక్కుతుందని తెలిపారు. దామచర్ల కుటుంబానికి, మాగుంట కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్నదాన కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలతో మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిందని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాసేవకు మారుపేరు మాగుంట కుటుంబమని ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు కొనియాడారు. మాగుంట సుబ్బరామరెడ్డి 29వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న (తరువాయి 4లో...)

# విద్యుత్ భారాలు ప్రభుత్వమే భరించాలి

**సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

**పంట ఇన్సూరెన్స్‌లు ప్రభుత్వమే చెల్లించాలి**

**వెలుగొండ ప్రాజెక్టు పూర్తి స్థాయి నిర్మాణానికి రూ.2 వేల కోట్లు నిధులు కేటాయించాలి**

**సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)
ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ భాగాలను ప్రభుత్వ భరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ఎటువంటి విద్యుత్ భారాలు మోపమని ఇచ్చిన హామీని అమలు చేస్తూ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్న విద్యుత్ భారాలను ప్రభుత్వ భరించాలని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరి ఆరు మాసాలు దాటుతుంది అన్నారు. అయితే ఇప్పటివరకు కేవలం పింఛన్, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలు మాత్రమే అమలు చేస్తున్నారని, మిగిలిన నాలుగు పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరి వ్యవసాయ పంటలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ ప్రీమియంలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ఎటువంటి భారాలు వేయకూడదని కోరారు. వెలుగొండ ప్రాజెక్టును పారుదల శాఖ మంత్రి సందర్శించిన ఉపయోగం లేదన్నారు. బడ్జెట్లో పూర్తిస్థాయి నిధులు కేటాయించలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం రూ. 2 వేలకోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఈనెల 26వ తేదీ నుండి నిర్వహించే సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు పార్టీలోని ప్రతి కార్యకర్త పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాస్, అందే నాసరయ్య, ఎం రమేష్, కె వీరారెడ్డి, వి హనుమారెడ్డి, ఎస్ రావమ్మ, ఆర్ రామకృష్ణ, ఎం విజయ, ఎస్ డి మౌలాలి, పి ప్రభాకర్, నల్లూరి మురళితో పాటుగా జిల్లాలోని సిపిఐ మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలంలో సందడి చేసిన బార్హెడ్ గూస్ పక్షులు



(షణ్ముఖ వెలుగు, కంభం, డిశంబర్ 1)
ప్రపంచంలోనే రోజుకు అత్యంత దూరం ప్రయాణించే పక్షులలో ఒకటైన బార్ హెడ్ గూస్ పక్షులు ప్రకాశం జిల్లాలో సందడి చేస్తున్నాయి. కంభం మండలం తురిమెళ్ళ గ్రామంలోని చెరువులో బార్ హెడ్ గూస్ పక్షులు ప్రజలకు దర్శనమిస్తున్నాయి. మధ్య ఆసియాలో అత్యధికంగా ఉండే ఈ పక్షులు శీతాకాలంలో సంతాన ఉత్పత్తి కొరకు దక్షిణ భారతదేశా ప్రాంతాలకు వలస వస్తుంటాయని అందులో భాగంగా సంతాన ఉత్పత్తి కొరకు ఇవి ప్రకాశం జిల్లాకు వచ్చి ఉంటాయని పక్షి వీక్షకుడు బెల్లంకొండ భాను తెలిపారు. ఈ పక్షులు గుడ్లు పెట్టిన తర్వాత 56 రోజులు గుడ్లపై పొదిగి సంతాన ఉత్పత్తి చేస్తాయి. తర్వాత వాటి పిల్లలు ఎగిరే సామర్థ్యం వచ్చాక గతంలో ఆ పక్షులు ఏర్పరచుకున్న స్థిరనివాసాలకు వెళ్లిపోతాయని (తరువాయి 4లో...)



# ప్రజల మనిషి మాగుంట సుబ్బరామరెడ్డి







ప్రజాప్రతినిధులు ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబం అందించిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు రాజకీయ చరిత్ర కలిగిన మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లా ప్రజలకు అనేక రకాలుగా సేవలను అందిస్తున్నారని అన్నారు. కళాశాలలు, త్రాగునీటి సౌకర్యం, మౌలిక సదుపాయాలు వంటి కల్పనతో ప్రకాశం జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజల హృదయాలను గెలుచుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాగుంట సుబ్బరామరెడ్డితో తమకున్న అనుబంధాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సర్వమత ప్రార్థనలతో పాటు కవి సమ్మేళనం, అన్నమయ్య సంకీర్తనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, కళాకారులను అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, గిద్దలూరు, కనిగిరి, సంతనూతలపాడు, చీరాల, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, బిఎన్ విజయ్ కుమార్, ఎంఎం కొండయ్య యాదవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు దివి శివరాం, బాచిన చెంచుగరటయ్య, ఈదర హరిబాబు, పోతుల రామారావు, నగర మేయర్ గంగాడ సుజాత, నగర మున్సిపల్ కమిషనర్ కే వెంకటేశ్వరరావు, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, హర్షిణీ విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, బండారు మదన్, మాజీ ఏఎంసీ చైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం, తాత ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కుప్ప రంగసాయి, నాదెండ్ల మనోహర్, ఆత్మకూరి బ్రహ్మయ్య, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, సింగరాజు రాంబాబు, గొర్రెపాటి శ్రీనివాసరావు, గోగినేని రామారావుతో పాటు కార్పొరేటర్లు, మాగుంట అభిమానులు పాల్గొన్నారు.

## కనిగిరి పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 1)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమిషనర్ దానియెల్ జోసెఫ్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణ ప్రజలకు నీటి ఎద్దడని తీర్చేందుకు ప్రస్తుతం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కమిషనర్ డానియెల్ జోసెఫ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులల్లో గతంలో వినియోగంలో ఉండి ప్రస్తుతం వినియోగించకుండా ఉన్న బోర్లను పరిశీలించి వీలైనంత త్వరలోనే పట్టణ ప్రజలకు పుష్కలంగా నీటిని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాయబ్ రసూల్, మెప్మా సిబ్బంది కే రఘు, కౌన్సిలర్ ఖరీమున్, ఖాసీంసా, స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామరెడ్డికి ఘన నివాళులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)

మాగుంట సుబ్బరామిరెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్‌లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాగుంట సుబ్బరామిరెడ్డి, పార్వతమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టిఎన్టీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, టిడిపి నాయకురాలు బోను దుర్గ, మెప్మా పిడి రవి కుమార్, మాగుంట సుబ్బరామిరెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొంది చిర స్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అని, ఆయన బాటలో ఆయన తమ్ముడు మాగుంట శ్రీనివాసులురెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

## జలదిగ్బంధంలో పాఠశాల

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, డిశంబర్ 1)

నాయుడుపేట బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం, ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాయుడుపేట మండలంలోని పలు పాఠశాల ప్రాంగణాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అనేక గ్రామీణ రోడ్లు ఛిద్రమయ్యాయి. మండలంలోని అరవ పెరమిడి పాఠశాల ప్రాంగణం జలదిగ్బందంలో చిక్కుకుంది.



## 40 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ఉన్న ఒక భవనం లో 40 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. వెంటనే అధికారులు సదరు భవనంపై దాడులు నిర్వహించి, రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో డీటి శ్రీనివాస్, విఆర్ఓ కోటేశ్వరరావులు పాల్గొన్నారు. ఒక వైపు సీఎం, డిప్యూటీ సీఎం లు, రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయాన్ని సీరియస్‌గా తీసుకుని, అధికారుల్ని అలెర్ట్ చేస్తున్నారు. మరో వైపు రేషన్ బియ్యం అక్రమ నిల్వలు, రవాణా యధేచ్ఛగా కొనసాగుతున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. మరి జిల్లా అధికారులు ఈ అక్రమ రేషన్ బియ్యం అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## మండలంలో సందడి చేసిన బార్హెడ్ గూస్ పక్షులు



పక్షి వీక్షకుడు అంటున్నారు. అంతేకాదు ఈ పక్షి ఒక్కరోజులో ఏకంగా 1600 కిలోమీటర్లు ఆగకుండా ప్రయాణించగలదని గతంలో శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

## విద్యుత్ భారాలు ప్రభుత్వమే భరించాలి



## ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

### మంత్రి డోలా స్వామికి దళిత నేత నీలం విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)



ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి స్వామిని కలిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ రుణాల చర్చించారు. బీసీలకు కూటమి ప్రభుత్వం ఒక కోటి 30 లక్షల మందికి సబ్సిడీ రుణాల కొరకు 1039 కోట్లు విడుదల చేయడానికి ఆమోదం తెలిపిందన్నారు. అలాగే డిసెంబర్ నుండి మార్చి లోపల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కూడా సబ్సిడీ రుణాలు విడుదల చేయాలి అన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూపాయి రుణం కూడా ఇవ్వలేదన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం బ్యాంకులతో సంబంధం లేకుండా ఆర్థిక అభివృద్ధికి చేయూతనిచ్చే సఫాయి కర్మ చారి సంక్షేమానికి వచ్చే లక్షల కోట్ల రూపాయలను కూడా లక్షల కోట్ల రూపాయలలో కూడా రాష్ట్రానికి రూపాయి కూడా తేవలేదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిరించిన జగన్ ఎస్సీ కార్పొరేషన్ మాత్రం మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్‌గా చీల్చారన్నారు. ఈ మూడు కార్పొరేషన్లకు చైర్మన్లు డైరెక్టర్లు జీతాలు విడుదల చేసి భజన చేయించుకున్న జగన్ మాల, మాదిగ రెల్లిలకు మాత్రం ఒక రూపాయి సబ్సిడీలను కూడా ఇవ్వలేదన్నారు. ఈ ఐదేళ్లలో జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థిక అణిచివేత అనుభవించారన్నారు. ఈ నెల మూడవ తేదీన జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సబ్సిడీ రుణాలను జిల్లాల వారీగా కులాల వారీగా రుణాలు కేటాయించాలన్నారు. సాంఘిక సంక్షేమ మంత్రి స్వామి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నారన్నారు. మంగళవారం జరిగే బడ్జెట్ సమావేశంలో చర్చించి యాక్షన్ ప్లాన్ విడుదల చేస్తామని దళిత నేత నీలం నాగేంద్రరావుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రిని కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు ధార అంజయ్య, దేవరపల్లి రమణయ్య, కాకుమాను రవి, యర్రమోతు నారాయణ, కస్తుర్తి ప్రసాద్, మక్కిన వర కుమార్, తదితరులు ఉన్నారు.



## ప్రజా పోరాటాల వేగుచుక్క సీపీఎం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 1)




సిపిఎం పట్టణం 10వ మహాసభ స్థానిక ఎన్జీవో నందు డీకేఎం రఫీ, జి శార అధ్యక్షతన స్థానిక ఎన్జీవో హోమ్ నందు జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, ఎం రమేష్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు సిపిఎం వేగుచుక్కలా ఉందని ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం ప్రజా సమస్యలపై రాజులేని పోరాటం నిర్వహించడంలో సిపిఎం అగ్రగామిగా ఉందని ఆయన అన్నారు. పశ్చిమ ప్రాంత అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉందని ఈ ప్రాంత అభివృద్ధికి పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని పాలకుల వైఖరిని ఎండగడుతూ సిపిఎం ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు. కార్మికుల ఉద్యోగులు దళితులు, రైతులు, మహిళలు, యువజనలు వారి సమస్యల పై పోరాడుతూ వారిని ఐక్యం చేస్తూ సిపిఎం పోరాడుతుందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ జపం చేస్తున్నారని దేశంలోని జాతి సంపదనంతా కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధి కారణమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 28 సంవత్సరాలైనా ఇప్పటికీ పూర్తి చేయకుండా పశ్చిమ ప్రాంత ప్రజల పట్ల పాలకులు వివక్ష చూపిస్తున్నారని అరకొర బడ్జెట్ బడ్జెట్లో కేటాయించి కాంట్రాక్టర్ల జేబులు నింపుతున్నారు తప్ప ప్రాజెక్టును పూర్తి చేయడంలో చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. వెలుగొండను వెంటనే పూర్తి చేయాలని వెలుగొండ కోసం భవిష్యత్తులో సిపిఎం కలిసొచ్చే పార్టీలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, పట్టణ కార్యదర్శి డి సోమయ్య, పి రూబెన్, జె రాజు, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె నన్నిసా, కె కాశయ్య, జె నాగరాజు, ఎస్‌కె కరిముల్లా, షేక్ మహబూబ్ బాషా, పి మల్లికార్జున, ఏనుగుల రవి, కన్నమనేని వీర నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 1)

మండలంలోని కుంట గ్రామంలో సిద్ధార్థ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులతో అజల్స్ సంస్థ నిర్వహణలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ నందు విద్యార్థులు నిశ్శబ్దాన్ని చేదిద్దాం, ఎయిడ్స్ పై చర్చిద్దాం, అంటూ మరియు టేక్ ద రైట్స్ పాత్, మై హెల్త్ మై రైట్ అంటూ నినాదాలు చేస్తూ అలాగే అక్కడ అక్కడ మానవహారాలు ఏర్పరుస్తూ కుంట గ్రామంలోని మూడు రోడ్ల యందు తిరగటం జరిగింది. ఈ కార్యక్రమం కుంటలో ఉన్న గ్రామస్తులకు మరియు కుంటకు వచ్చే ప్రయాణికులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్కూల్ అధ్యాపకులు సిబ్బంది అలాగే అజయ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా సినీ దర్శకులు టి కృష్ణ వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)

ప్రజానాట్యమండలి కళాకారులు, సంచలన సినీ దర్శకులు టి కృష్ణ 38వ వర్ధంతి ఏపీ ప్రజానాట్యమండలి, కృష్ణ మెమోరియల్ స్కూల్, కృష్ణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఒంగోలులోని మల్లయ్య లింగయ్య భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కృష్ణ కల్చరల్ సొసైటీ సభ్యులు వి సింగయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) హాజరై మాట్లాడుతూ కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసమని, ప్రజా చైతన్యం కోసం అని నమ్మిన సిద్ధాంతంతో టి కృష్ణ దర్శకత్వం వహించిన ఆరు చిత్రాలు ఆరు ఆణిముత్యాలు అన్నారు. మోస పద్ధతిలో ఉన్న సినీ రంగంలో మాదాల రంగారావు, టి కృష్ణలు పెను సంచలనాలను సృష్టించాలన్నారు. పెను మార్పులు తెచ్చారన్నారు. ప్రజా సమస్యలే ఇతివృత్తాంతంగా సినిమాలు చేశారన్నారు. అందువల్లే వారు సినీ రంగంలో చిరస్థాయిగా నిలిచారన్నారు. విజయవాడలో కమ్యూనిస్టు పార్టీకి, అక్కడి గూండాలకు మధ్య నడిచిన ఇతివృత్తాంతంతో నిర్మించిన చిత్రమే ప్రతిఘటన అన్నారు. ఈ సినిమా హైదరాబాదులో ఒక థియేటర్లో ఏడాది పాటలు నడిచి సంచలనం సృష్టించింది అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం నిర్మించిన చిత్రం రేపటి పౌరులు అన్నారు. ప్రజలు వ్యాప్తి చేయాల్సింది టీ కృష్ణ, మాదాల రంగారావు లలోని భావాలని అని పిలుపునిచ్చారు. టి కృష్ణ తనయుడు సినీ హీరో గోపీచంద్ విదేశాలలో షూటింగ్ నిమిత్తం ఉన్న కారణంగా ఏడాది పేద విద్యార్థులకు స్కాలర్షిప్పు అందించలేకపోతున్నామని తెలిపారు. డాక్టర్ నాగపోయిన ఆదినారాయణ మాట్లాడుతూ వెండితెరపై మాదాల రంగారావు, టి కృష్ణలు వామపక్ష భావాలను చూపి గొప్ప విజయాలు సాధించారన్నారు. వారిద్దరూ ప్రకాశం జిల్లా వారు కావటం గర్వకారణంగా ఉందన్నారు. ప్రముఖ కవి పొన్నూది వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ కళామతల్లి కి కడుపు కోత మిగిల్చిన వ్యక్తి టి కృష్ణ అన్నారు. దేవాలయం లాంటి సినిమాలు టీ కృష్ణ అంటే దర్శికులు తీస్తారా అని ఎవరు ఊహించి ఉండడన్నారు. టి కృష్ణ తన చిత్రాలలో మహిళా సమస్యలకు పెద్దపీట వేస్తారన్నారు. డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న అంశాల పై సినిమాలతో టి కృష్ణ తన బాణాలను ఎక్కుపెట్టారన్నారు. ఆయన బతుకి ఉంటే నేటి యువత పెడమార్గం పెట్టకుండా అనేక చిత్రాలు తీసేవారు ఉన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు టి కృష్ణ సినిమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. మాదాల రంగారావు, టి కృష్ణలు లేని లోటు సినీ రంగానికి, నాటక రంగానికి తీరనిది అన్నారు. మెడిసిన్ల మల్లికార్జున మాట్లాడుతూ లెనినిజం, మార్క్సిజమ్ సిద్ధాంతాలను వంట పట్టించుకున్న టి కృష్ణ ప్రజా సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని సినిమాలు తీసి విజయం సాధించారన్నారు. కార్యక్రమానికి ముందుగా అతిథులు చేతుల మీదుగా టి కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సభ అనంతరం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల పోటీలను విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా చిడిపోతూ వెంకటేశ్వర్లు, డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గంధ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

వైఎస్ఆర్సిపి నాయకులు గయాజ్



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 1)

పామూరు పట్టణంలో గురువారం జరిగిన గంధం మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురోగ్యాలతో ఉండాలని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కోరారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గంధ మహోత్సవానికి తన వంతు సహాయంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గయాజ్ దర్గాకు గంధం, బాణ సంచాలు అందజేశారు.

## అక్రమ బాణసంచా స్వాధీనం చేసుకున్న ఎస్ఐ



(షణ్ముఖ వెలుగు, కంభం, డిశంబర్ 1)

కంభం పోలీస్ స్టేషన్ పరిధిలోని దీపావళి టపాసులను నిలువచేసి విక్రయిస్తున్న దుకాణదారున్ని కంభం ఎస్ఐ నరసింహారావు తన సిబ్బందితో కలిసి దాడి చేసి సుమారు 70 వేల రూపాయలు విలువచేసే క్రాకర్స్, టపాసులను సీజ్ చేసి దుకాణదారునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అక్రమంగా దీపావళి టపాసులను నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పరిశీలన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)

గత కొన్ని రోజులు నుండి భాగ్యనగర్‌లోని 4వ లైన్‌లో జరగుతున్న డ్రింకింగ్ వాటర్ పైపు లైన్‌ని మున్సిపల్ అధికారులతో కలిసి నగర పాలక కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపులు లీకేజి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, లీకేజి అవుతున్న పైపులు తీసేసి కొత్తపైపులు వేస్తున్నట్టు తెలిపారు. దాదాపు మొత్తం పూర్తి అవడం జరిగిందని, వాటర్ కూడా వదులుతామని కమీషనర్ తెలిపారు.

## హెల్త్ అసిస్టెంట్‌గా జాన్ ప్రసాద్ 17 సంవత్సరాలు చేసిన సేవలు మరవరానివి

### మర్రిపూడి క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ చర్చి సంఘస్తులు

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, డిశంబర్ 1)



మర్రిపూడి మండలంలోని కాకర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 17 సంవత్సరాల పాటు హెల్త్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు నెరవర్తించిన కరాటపు జాన్ ప్రసాద్ (చిట్టి బాబు)చేసిన సేవలు మరువరానివని మర్రిపూడి క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ చర్చి సంఘస్తులు కొనియాడారు. ఆదివారం మర్రిపూడి చర్చిలో సంఘ కాపరిగా ఉన్న జాన్ ప్రసాద్‌ని సంఘస్తులు, సోదరీలు ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించారు, శనివారం నవంబర్ 30వ తేదీ ఉద్యోగ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సంగస్తులు, సంఘ పెద్దలు, సోదరీలు, చిట్టి బాబు కుటుంబ సభ్యులు అందరం కలిసి మన పంతులు చిట్టిబాబును ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మన సంఘస్తులు పెద్దలు గండి రామయ్య, గురిజాల రామయ్య, కొండ్రు జయపాల్, కొండ్రు సామేలు, నేలపాటి లక్ష్మయ్య, కొండ్రు బేబీ రావు, గండి పౌలు, గండి ఏసేబు, కొండ్రు ప్రకాశం, గురిజాల బాబురావు, జెడ్రాసుపల్లి అజ్జి బాబు, గురిజాల పెద్దకాటయ్య, కొండ్రు లక్ష్మయ్య, కరాటపు దేవిడ్సన్, ఐజక్ బాబు, పంతులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గ్రామీణ యువతుల్లో ఆలోచనను రేకేత్తించే యోధ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)




గ్రామీణ యువతుల్లో ఆలోచనలను రికేత్తించి వారిని భవిష్యత్తు తరాల యోధలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ కమిటీ సభ్యురాలు పి రాజ్యలక్ష్మి చెప్పారు. ఆదివారం నగరంలోని ఎంసీఐ భవనంలో యోధ కథాసంపుటి పరిచయ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ కట్టుబాట్లు, సంప్రదాయలు విసురుతున్న అనేక సవాళ్ళ మధ్య అసలు మహిళగా జీవించడమే ఒక గొప్ప సవాల్ గా మారిందని చెప్పారు. ఆధునిక జీవితంలో చొరబడిన సాంకేతికతను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. 53 మంది రచయిత్రులు రచించిన ఈ కథల్లో ఒకప్పుడు హేళనకు గురైన అంశాలను సమర్ధవంతంగా చర్చకు పెట్టారాన్నారు. యోధ సంపాదకురాలు బండారు విజయ ప్రసంగిస్తూ అమ్మతనం వెనక వున్న శారీరక, మానసిక హింసలను యోధ పుస్తకం వెలికి తీసిందన్నారు. నిజ జీవితంలో ఎదురయ్యే ఘటనలనే కథలుగా తీర్చిడిద్దడం జిరిగిందన్నారు. మహిళలు పిల్లల్ని కనే యంత్రాలు మాత్రమే కాదని, వారికి సమాన స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. మహిళలకు ఎలాంటి సానుభూతి అక్కరలేదని, సహానుభూతి కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. హిజ్రాలను థర్డ్ జెండర్ గా పిలుస్తున్నారని, మరి ఫస్ట్, సెకండ్ జెండర్లు ఎవరో చెప్పాలని ప్రముఖ కథా రచయిత్రి పాలపర్తి జ్యోతిష్మతి ప్రశ్నించారు. నల్లూరి క్రాంతి నిర్వహణలో జరిగిన ఈ సభలో కవి శ్రీరామ కవచం సాగర్, నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ కథలను సమిక్షించారు. ఇంకా ఎ. ఆంజనేయులు, మందవరపు హైమావతి, జనసాహితీ కార్యదర్శి ప్రసన్న, బారహంతుల్లా, చందలూరి నారాయణ, తదితరులు ప్రసంగించారు. ప్రజా కళామండలి గాయకుడు కోటి ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. బొమ్మరిల్లు ఖాసీం వందన సమర్పణ చేశారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిశంబర్ 1)

ఎయిడ్స్ పట్ల ప్రజలలో చైతన్యం కలిపించడానికి కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాల విద్యార్థులు చేతి పత్రాలను పట్టుకొని భారీ ర్యాలి నిర్వహించారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా కళాశాల ప్రాంగణం నుండి శీలంవారిపల్లి గ్రామం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియనివారికి వ్యాధి పట్ల తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని స్లోగన్ చెప్పి అవగాహన కలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి రఘుపతి, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి శ్రీ విద్యా, అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు రూ.700 కోట్లు కేటాయించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)




ఒంగోలు నగర కార్పొరేషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుకు రూ.700 కోట్లు కేటాయించాలని సిపిఎం పార్టీ ఒంగోలు నగర్ కమిటీ డిమాండ్ చేశారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 700 కోట్లు కేటాయించాలని సిపిఎం నగర్ కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్ అధ్యక్షుల నగర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1876లో మున్సిపాలిటీ ఏర్పడి 148 సంవత్సరాలు అయింది. 2012లో నగరపాలక సంస్థగా మారింది మున్సిపల్ ఏరియాగా 25 చదరపు కిలోమీటర్లు మున్సిపల్ నిర్మాణంలో 4868 చదరపు కిలోమీటర్లు అయిన గ్రామాలు కలిపి 126.26 చదరపు కిలోమీటర్లు అయింది రెండు లక్షల జనాభా పెరిగింది. 70 సచివాలయం ఉన్నాయి నిర్మాణంగా కారణంగా కొన్ని కుళాయిలు ఏర్పాటు చేసి సమగ్రం ప్రణాళిక కృషి చేయాలని ఉంది. అభివృద్ధి చేయాలని కొంత పార్టీ వానుకు కొన్ని రోడ్లు జలమంతా మారిపోతుంది. నగరంలో వస్తున్న మూర్తి కాలువలు రోడ్ల మీదకు వచ్చి బయటకు వెళ్లలేక చెరువు లాగా రోడ్లమీద కనిపిస్తా ఉంది. నగరాన్ని అండర్ గ్రౌండ్ చేపట్టడానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలి. అభివృద్ధి ప్రణాళికను ఇక్కడున్న ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేయాలని అండర్ గ్రౌండ్ నిర్మాణానికి చేపట్టే వలన మురికి తొలగిపోతుంది. షాపు వద్దనున్న డ్రైనేజీ వ్యర్థాలు వెళ్లిపోతాయి. షాపుల వద్ద ఉన్న డ్రైనేజీ సిస్టం కూడా అభివృద్ధి అవుతుందని కోరారు. పట్టణాల్లో అభివృద్ధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ సిటీ ద్వారా స్మార్ట్ నిధులు కేటాయించాలన్నారు. ఆ నిధులు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కి ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసి ఒంగోలులోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడున్న ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని స్మార్ట్ సిటీ పేరుతో వస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు అండర్ గ్రౌండ్‌కు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, ఎం వీరాస్వామి, నగర నాయకులు ఎస్కెఐ హుస్సేన్, బివి రావు, జి ఆదిలక్ష్మి, జి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ.. వీర బాదుడు గ్యారెంటీ

## చంద్రబాబు విద్యుత్ భాగాలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## టిడిపి ప్రభుత్వం ఒక విఫల ప్రభుత్వం

## వైసిపి ఒంగోలు నియోజకవర్గం అధ్యక్షులు చుండూరి రవిబాబు ధ్వజం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)**




ఎన్నికలకు ముందు చార్జీలు పెంచాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరిచారని, ప్రజలను మోసం చేయడంలో బాబు బ్రాండ్ అంబాసిడర్ అని, అధికారంలోకి రాగానే బాదుడు మొదలు పెట్టారని వైసిపి ఒంగోలు నియోజకవర్గం అధ్యక్షులు చుండూరి రవిబాబు ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు లోపే రెండుసార్లు ట్రూ అప్ చార్జీల పేరిట ప్రజలపై విద్యుత్ భారాలను మోపారన్నారు. కేవలం 6 నెలల వ్యవధిలోనే రూ. 15,485,36 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారు అన్నారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి తన మార్కు నయవంచనతో తానిచ్చిన హామీలను తూర్పు పొడుస్తూ మరోసారి ప్రజల నడ్డి విరిచారు అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినది బాబు చెప్పిన షూరిటీ ఏమో గాని, ప్రజలకు బాదుడు గ్యారెంటీ అన్నట్టుగా పరిస్థితి తయారయింది అన్నారు. ఎన్నికల ప్రచారంలో చార్జీలు తగ్గిస్తానని, ఊరు వాడ ప్రచారం చేశారన్నారు. విద్యుత్ ఛార్జింగ్ పెంచబోమని, ట్రూ అప్ చార్జీలు కూడా ఎత్తివేస్తామని, నాడు బీరాలు పోయిన బాబు ఇప్పుడు ఎటువంటి హామీ ఇవ్వలేదంటూ విసిగ్గుగా బుకాయిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంతో పోలిస్తే ఇప్పటికే స్కూల్ ఫీజులు, కాలేజీ ఫీజులు, పాల రేట్లు, బియ్యం రేట్లు, పప్పు దినుసులు అన్ని రేట్లు పెరిగాయి అన్నారు. ఉచితంగా ఇస్తానన్న ఇసుక రేట్లు, తగ్గిస్తానన్నా లెక్కల రేట్లు కూడా పెరిగాయి అన్నారు. రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా పెరిగాయన్నారు. బాబు పాలన ప్రజలకు మంచి పాలన అందించడంలో విఫలమైంది అన్నారు. రానున్న కాలంలో ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, బొట్ల సుబ్బారావు, కుట్టు బోయిన కోటి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ





**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 1)**

తిరుపతి జిల్లా నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తడ మండలంలో అత్యధిక వర్షపాతం నమోదయింది. వర్షం కారణంగా కాదులూరు లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి వర్షపు నీరు రావడంతో స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కాదులూరు గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి పలకరించారు. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలియజేశారు. మనందరి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు అడుగులు వేస్తుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఎల్లవేళల కృషి చేస్తుందని తెలిపారు. ఈ తుఫాను వల్ల వెండ్లూరుపాడు, పొన్నపాడు, గోనుగుంట, గుర్రాల మిట్ట, పాతకట్టువ, దండు బాట గ్రామాలలో వరి పైర్లు పూర్తిగా మునిగిపోయాయి అని, కొన్ని గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. శాసనసభ్యురాలు మాట్లాడుతూ కాదులూరు దాటిన తర్వాత ఉన్న మడుగు కాలవ బ్రిడ్జి ని ఎత్తుగా కట్టించి రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ రామూర్తి, మాజీ సర్పంచ్ మరియు తెదేపా నాయకుడు వేలూరు చంద్రయ్య, తెదేపా యూత్ లీడర్ మధు, తాసిల్దార్, ఎంపీడీవో, ఇరిగేషన్ ఏఇ కస్తూరి , తెదేపా నాయకులు శేషయ్య, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిజ్రా నాయకురాలు హాసిని హత్య కేసును ఛేదించిన పోలీసులు

### ఇద్దరు హిజ్రా నాయకురాలు మధ్య ఆధిపత్య పోరుకోసమే హత్య

### జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 1)**

హిజ్రా నాయకురాలు హాసిని హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు హిజ్రా నాయకురాలు మధ్య ఆధిపత్య పోరుకోసమే హత్య జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ కొడవలూరు పరిధిలో హిజ్రా నాయకి హాసినిని చంపిన కేసులో 12 మంది ముద్దాయిలను అరెస్ట్ చేశామని తెలిపారు. నేరం జరిగిన వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం పోలీసులు జల్లెడ పెట్టారన్నారు. ముద్దాయి గతంలోను పలు కేసులలో నిందితులుగా ఉన్నారు. శాంతిభద్రతలకు, విఘాతం కలిగించిన, రౌడీయిజం చెసే ఎంతటి వారిని అయినా ఉపేక్షిచేది లేదని, చట్టప్రకారం చర్యలు తప్పవని తెలియజేశారు. ముద్దాయిలను చాక్యచకంగా అరెస్ట్ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సి. హెచ్ సౌజన్య, రూరల్ డిఎస్పీ జి శ్రీనివాసరావు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిపాటిపల్లి పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణం





**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిశంబర్ 1)**

వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు ఇండియన్ బ్యాంకు వద్ద నుండి సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్ల నిర్మాణం చురుగ్గా సాగుతుందని నాయకులు తెలిపారు. త్వరగా సిసి రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కటికల అశోక్, గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, రెడ్డెం శ్రీనివాస్‌రెడ్డి, పెద్దన్న, జక్కుల బాలరాజు, పాపబత్తిని ఆదెయ్య, శివ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కొండ్రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 1)**

ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత నేత మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి వేడుకలకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం దివంగత నేత మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మాజీ ఎంపీ మాగుంటకు నివాళులర్పించిన వారిలో ఏపీ స్టేట్ ఎంయంఎస్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏసు నాయుడు తదితరులు ఉన్నారు.

## ఎయిడ్స్‌కు నివారాణే మార్గం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 1)**




ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో చికిత్స కన్నా నివారణే మార్గమని మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కనిగిరి డివిజన్ కేంద్రం కనిగిరిలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ న్యాయమూర్తి కె భరత్ చంద్ర నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ ఐసిటిసిఎల్‌ఎసి సెంటర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని జాగ్రత్తలు పాటించాలన్నారు. నా ఆరోగ్యం – నా హక్కు అనే వృత్తాంతంతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని పెన్షన్ సదుపాయం కూడా కల్పించిందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి బారిని పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుబ్బయ్య అన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకిందని కృంగిపోకూడదని, వారికి అన్ని రకాల మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, ఎయిడ్స్ బాధితులకు ధైర్యం నింపాలని సూచించారు. ఎయిడ్స్ బాధితులకు న్యాయపరంగా ఏదైనా సహాయ సహకారం అవసరమైనచో న్యాయ సేవాధికారి సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పై సమాచారం, సలహాలు కొరకు జాతీయ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1097కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐసిటిసిఎల్‌ఎసి కనిగిరి సెంటర్ స్టాఫ్ నర్సు రాజేశ్వరి న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నవజీవన్ ఆర్గనైజేషన్‌కు ఉత్తమ సేవా అవార్డు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 1)**

హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం తిరుపతిలోని యస్‌వి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో నవజీవన్ సిసిపియు ప్రాజెక్ట్‌కు జిల్లాలో ఉత్తమ పియు అవార్డు ఇచ్చారు. ఈ అవార్డును డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె శ్రీహరి, డియల్‌ఎటివో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి చేతులు మీదుగా నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కె సహదేవయ్య, సిసిపియు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విక్టోరియ, ప్రాజెక్ట్ మేనేజర్ కె బాలాజి, సిబ్బంది కవిత, మంజుల, నందిని, శ్రావణి, సాయి లక్ష్మి, ఐశ్వర్య, ఎస్తేరు రాణి, వెన్నెల కలిసి అందుకొన్నారు.

## అసెంబ్లీ చీఫ్ విప్ జీవి ఆంజనేయులును అభినందించిన శాసనాల



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిశంబర్ 1)**

ఏపి శాసన సభ చీఫ్ విప్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, శాసనసభ్యులు జీవి ఆంజనేయులును ఆదివారం ఉదయం వారి నివాసంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న గొప్ప నాయకులు జీవి ఆంజనేయులు భవిష్యత్తులో మరెన్నో పదవులను అధిష్ఠించాలని కోరుకుంటున్నట్లు ఆయన ఆకాక్షించారు.

## అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవం

### 3 నుంచి 7వ తేదీకి మార్పు

### నాయుడుపేటలో 7న

### అయ్యప్ప స్వామి అఖండ జ్యోతి పూజోత్సవం

**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, డిశంబర్ 1)**

భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏట తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో నిర్వహించే అయ్యప్ప స్వామి అఖండ జ్యోతి పూజోత్సవం వాయిదా వేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహించాల్సిన అయ్యప్పస్వామి అఖండ జ్యోతి పూజోత్సవాన్ని బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినందున తుఫాన్ ప్రభావంతో ఈ నెల 7,8వ తేదీలలో అయ్యప్ప స్వామి అఖండ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవ సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు.



## గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 1)**

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో ఆదివారం గ్రంధాలయ పాలకుడు డి ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత వివిధ రకాల నీతి కథల పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ తిరుగుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయాన్ని పంపించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంధాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా ఉలవపాడు గ్రంధాలయానికి అనుసంధాన మైనటువంటి చాకిచెర్ల గ్రంథాలయంలో లైబ్రరీ యన్ రాణమ్మ ఆధ్వర్యంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జిల్లాలో 2601 పాఠశాలల్లో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

### తల్లిదండ్రులందరూ తప్పక పాల్గొనాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 1)**

జిల్లాలో 2061 పాఠశాలల్లో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు పాఠశాలల్లో ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల మధ్య ఒక బలమైన అనుబంధాన్ని ఏర్పరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం గా డీఈవో చెప్పారు. తల్లిదండ్రులందరూ ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని తమ చిన్నారుల బోధనా సామర్థ్యాలు, పాఠశాలలో వారి నడవడిక, విద్యార్థుల ఉన్నతికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకొని విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు ఉపాధ్యాయులకు సహకరించాలని డిఇఓ పిలుపునిచ్చారు. అలాగే పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలను కూడా తల్లిదండ్రులతో చర్చించనున్నట్లు చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలు, పాఠశాల కార్యకలాపాలను తల్లిదండ్రులకు ఈ కార్యక్రమంలో పూర్తిగా వివరిస్తామని, వారి సూచనలు, సలహాలను కూడా తీసుకొని అమలు చేసేందుకు కృషి చేస్తామని డీఈవో చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా, మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు అందరూ విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేయాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా డీఈఓ పిలుపునిచ్చారు.

## శామ్యూల్ శేఖర్‌కు ఎంపి మాగుంట సత్కారం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)**

స్వర్గీయ మాజీ ఎంపి మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి సభలో వాక్య పరిచర్య కార్యక్రమాన్ని పొదిలికి చెందిన రెవ. ముక్కర శామ్యూల్ శేఖర్ వినిపించారు. ఆదివారం ఒంగోలులోని పీవిఆర్ గ్రౌండ్స్ నందు జరిగిన స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న ఆయన దేవుని వాక్య పరిచర్య చేశారు. అనంతరం ఆయనకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయులు, మాగుంట రాఘవరెడ్డి చేతుల మీదుగా శాలువా కప్పి ఘన సత్కారం చేశారు.

# కార్తీక మాసం వన భోజనాలు

### కాటమరాజు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్

### రూ.50 వేల విరాళం ప్రకటించిన దద్దాల







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 1)**

కనిగిరి మండలం గొల్లపల్లిలో కాటమరాజు గుడి దగ్గర ఆదివారం ఏర్పాటు చేసిన కార్తీకమాస వన భోజనాల యాదవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, యాదవ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన భోజనాలకు వైసీపీ ఇన్‌ఛార్జి రూ.50వేలు చందా అందజేశారు. తదనంతరం కాటంరాజు, గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్నా వెంకటేశ్వర్లు, మద్దెబోయిన ఉమా మహేశ్వరి, చింతం శ్రీనివాసులు, గాలిబోయిన ధనుంజయ్, గొబ్బిళ్ల శ్రీను, తెల్లగడ్డం వెంకట్‌రావు, దాసరి మాల్యాద్రి, దద్దాల రాములు, వేల్పుల వెంకటసుబ్బయ్య, పల్లపాటి బ్రదర్స్, యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని లక్ష్యాలను సాధించండి

### విద్యార్థులకు బహుమతులు అందించిన మేయర్ స్రవంతి జయవర్ధన్

### ముఖ్యఅతిథిగా ఉలవపాడు జడ్పీటిసి చేవూరు అరుణ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 1)**

గిరిజన యోధుడు బిర్సా ముండా పోరాట పఠిమను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ పిలుపునిచ్చారు. గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్పగుడి సమీపంలోని గుర్రం బాబయ్య కళ్యాణ మండపంలో వ్యాస రచన పోటీల విజేతలకు ఆదివారం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, బిర్సా ముండా, వెన్నెలకంటి రాఘవయ్య ల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ స్రవంతి జయవర్ధన్, ఐ.టి.డి.ఏ స్టేట్ జాయింట్ డైరెక్టర్ యాకసిరి వెంకటేశ్వర్లు, ఉలవపాడు జెడ్పీటీసీ అరుణ, ఎన్. టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య లు పాల్గొన్నారు. అతిథులను కార్యక్రమ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గిరిజన యోధుడు బిర్సా ముండా జీవిత చరిత్రపై నగర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు గతవారం వ్యాసరచన పోటీలను నిర్వహించామని తెలిపారు. పోటీలకు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు 350 మంది పాల్గొని తమలోని సృజనాత్మకతను ప్రదర్శించారని సంతోషం వ్యక్తం చేశారు. వారినుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విజేతలను ఎంపిక చేశామని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదిగేందుకు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడుతాయని మేయర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిపుత్ర ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరచాలని మేయర్ ఆకాంక్షించారు. అనంతరం మొదటి బహుమతి డి కార్తీక్ రూ.10వేలు, ద్వితీయ బహుమతి పి లక్ష్మి రూ.5వేలు, తృతీయ బహుమతి కే గాయత్రి రూ.2,500, విద్యార్థినీ, విద్యార్థులకు డిక్షనరీలు, నోటు పుస్తకాలు, ప్రశంసా పత్రాలను అతిథులు ప్రధానం చేశారు.



## తుఫాన్ నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణలో ఆత్మకూరు డివిజన్

### ఆర్డిఓ బి పావని



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 1)**

తుఫాను ప్రకటనతో నిన్నటి నుండి ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో అధికారులను అప్రమత్తం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని ఆత్మకూరు ఆర్డీవో బి పావని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తుఫాన్ నేపథ్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని ఆర్డిఓ తెలిపారు. అలాగే ప్రతి మండలంలోని తాహసిల్దార్ కార్యాలయల వద్ద ఆత్మకూరులో మున్సిపల్ కార్యాలయము మరియు ఆర్డీవో కార్యాలయంలో తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆర్డీవో తెలిపారు. పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని లోతట్టు ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తుఫాన్ షెల్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ప్రజలు కూడా ఈ భారీ వర్షం కారణంగా అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే వెంటనే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల్లోనే ఉంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని ఎవరు కూడా ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆర్డిఓ తెలిపారు.

## హైందవ శంఖారావం పై అవగాహన సదస్సు

**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, డిశంబర్ 1)**

బేస్తవారిపేట నందు ఆదివారం హైందవ శంఖారావం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 8వ తేదీన బేస్తవారిపేటలో నిర్వహించే మినీ శంఖారావం నిర్వహణకు సంబంధించి ఇంటింటి ప్రచారం చేసేందుకు కార్యకర్తలను ఏర్పాటు చేశారు.



# పేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)**



పేదలకు సహాయం చేయడం మనందరి బాధ్యత అని ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ అన్నారు. ఒంగోలులోని ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రంలోని 50 మంది విద్యార్థులకు బొంతల కృష్ణ వారి సతీమణి కుసుమ ఆధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆదియోగి ఫౌండేషన్ ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆర్ఎస్ బాలల సంరక్షణ కేంద్రంలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించామని చెప్పారు. భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా ఇన్‌చార్జ్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతానికి చెందిన కృష్ణ జిల్లా అంతటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు, పేదలకు, విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొంతల దినేష్ తదితరులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా గునుపూడి భాస్కర్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 1)

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్ జన్మదిన వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. పొదిలి పట్టణంలోని తన నివాసంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు, టీడీపీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన ఇంటికి చేరుకుని శాలువాలు, పూల బొకేలు, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.





















## ఎంపి మాగుంట నివాసంలో ఘనంగా

# మాగుంట సుబ్బరామరెడ్డి వర్థంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)

ఒంగోలులోని రామనగర్ 2వ లైన్ లో గల ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నివాసంలో కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు, అనంతరం నగరంలోని రత్న మహల్ సెంటర్, రైల్వే స్టేషన్ రోడ్, అద్దంకి బస్టాండ్ కుడలిలోని మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నగరంలోని భాగ్యనగర్, జయరాం థియేటర్, గాంధీ రోడ్‌లో మాగుంట అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, మాగుంట నిఖిల్‌రెడ్డిలతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పోతుల రామారావు, తాత ప్రసాద్, అయినా బత్తిన ఘనశ్యామ్, కుప్ప రంగనాయకులు, గుర్రాల రాజ్ విమల్, రావుల పద్మజ, నాలం నరసమ్మ, సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com